## నయా మాల్

# కొలతలతో వంట చేయాలా?



**కొన్నిరకాల** వంటల్లో గానీ, ప్రయోగాల్లో గానీ కొలతలే లేనిదే ముందుకు సాగలేం. ఏమాత్రం తేడా చేసినా.. వంట రుచి పోతుంది. ప్రయోగమైతే వికటిస్తుంది. అందుకు కచ్చితంగా కొన్నిటిని కొలతల్లోనే తీసుకోవాలి. అలాంటప్పుడు ఇదిగోండి.. Amazon Basics Portable Digital Weighing మెషిన్‌ని ట్రై చేయండి. ఇది ఎలక్ట్రానిక్ పద్ధతిలో బరువుని తూకం వేసి చూపిస్తుంది. దీన్ని చాలా సింపుల్‌గా వాడుకోవచ్చు. చిన్న గిన్నెలో కావాల్సిన మెటీరియల్ ఉంచి తూకంపైన పెడితే చాలు. బరువు చూపిస్తుంది. 24 సెంటీమీటర్ల పొడవు, 16 సెంటీమీటర్ల వెడల్పుతో దీన్ని రూపొందించారు. ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లొచ్చు. పక్కా కొలతలతో వంట చేసేటప్పుడు దీన్ని చక్కగా వాడుకోవచ్చు. వంటగదిలో ఎక్కడైనా సెట్ అయిపోతుంది. రీడింగ్‌ని సున్నాకి సెట్ చేసేందుకు TARE బటన్ నొక్కాలి. 10 కేజీల వరకూ ఇది సపోర్ట్ చేస్తుంది. దీన్ని వాడకుండా ఉన్నప్పుడు అదే ఆటోమాటిక్‌గా ఆఫ్ అయిపోతుంది.

**ధర:** రూ.369

**దొరికే చోటు:** https://acesse.dev/cTOUt

# టెక్నో రెండు తెరల ఫోన్!!



**టెక్నో సంస్థ..** భారత మార్కెట్లో ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. ఫాంటమ్ V ఫోల్డ్ 2 పేరుతో వచ్చిన ఈ ఫోన్.. ఇప్పుడు నెట్టింట్లో సందడి చేస్తున్నది. విభిన్న డిజైన్, అధునాతన ఫీచర్లతో ముందుకొచ్చిన ఈ ఫోన్ మొత్తం తెర పరిమాణం 7.85 అంగుళాలు. AMOLED డిస్ప్లే. 120Hz రిఫ్రెష్ రేట్. మూసి ఉంచినప్పుడు తెర పరిమాణం 6.42 అంగుళాలు. ఇది కాల్స్, నోటిఫికేషన్లకు మరింత అనుకూలంగా ఉంటుందని కంపెనీ చెబుతున్నది. ర్యామ్ 12 జీబీ. ఇంటర్నల్ స్టోరేజ్ 512 జీబీ. ఫొటోగ్రఫీ ప్రియులను దృష్టిలో ఉంచుకుని ట్రిపుల్ కెమెరా సెటప్ చేశారు. ఈ మూడిటి సామర్థ్యం 50 మెగాపిక్సెల్స్. సెల్ఫీ కెమెరా సామర్థ్యం 32 ఎంపీ. బ్యాటరీ కెపాసిటీ 5750mAh. 45W ఫాస్ట్ చార్జింగ్ సపోర్ట్‌లతో ఫోన్ చార్జ్ అవుతుంది. 'ఫాంటమ్ వీపెన్'తో తెరపై నోట్స్ రాసుకోవచ్చు. డ్రాయింగ్స్ వేసుకోవచ్చు. ఆధునిక 'ఏఐ' ఫీచర్లతో పెన్‌తో రాసుకున్న నోట్స్‌ని పలురకాల ఫార్మాట్లలోకి మార్చుకోవచ్చు. ఏదైనా పదాన్ని పెన్నుతో రౌండ్ చేస్తే చాలు.. ఆ పదానికి సంబంధించిన సెర్చ్ రిజల్ట్స్ వచ్చేస్తాయ్.

**ధర:** రూ.99,999, **దొరికే చోటు:** https://encr.pw/xXhvY

# కార్డులను రీడ్ చేసేందుకు..






**ఫోన్‌లో** ఇంటర్నల్ మెమరీ తక్కువగా ఉంటే చాలు.. మైక్రో ఎస్‌డీ కార్డులు వాడేస్తాం. అయితే, వాటిలో స్టోర్ చేసిన డేటాని ఎప్పుడైనా ల్యాపీ, పీసీలో కాపీ చేసుకోవాలంటే.. కొంచెం కష్టమే!! ఎందుకంటే.. మైక్రో ఎస్‌డీ మెమరీ కార్డుని రీడ్ చేసే స్లాట్స్ ల్యాపీల్లో ఉండవు. అలాంటప్పుడు ఆ కార్డుల్ని యాక్సెస్ చేయడం ఎలా? సింపుల్.. ఇదిగోండి ఈ MicroSDHC Memory Card అడాప్టర్‌ని ట్రై చేయొచ్చు. ఈ కార్డ్ రీడర్‌లో మైక్రో ఎస్‌డీ కార్డుని ఇన్సర్ట్ చేసి వాడుకోవచ్చు. ఒక సెకన్‌కి 98ఎంబీ డేటాని కార్డు రీడర్‌లో ట్రాన్స్‌ఫర్ చేయొచ్చు. అన్ని రకాల ల్యాపీల్లోనూ ఇది సపోర్ట్ చేస్తుంది. కార్డ్ రీడర్‌తోపాటు 32జీబీ కెపాసిటీ ఉన్న మైక్రో ఎస్‌డీ కార్డుని కూడా పొందొచ్చు. మైక్రో ఎస్‌డీ కార్డుకి అన్ని రకాల 'సెక్యూరిటీ కవచాలు' ఉన్నాయి. వాన, దుమ్ము, వేడి.. ఏదీ ఈ మైక్రో ఎస్‌డీ కార్డుని డ్యామేజ్ చేయలేవు.

**ధర:** రూ.369

**దొరికే చోటు:** https://encr.pw/vi4Ur

# బడ్స్.. బడ్జెట్‌లో!!




**ఇప్పుడు** ఎవరి చెవుల్లో చూసినా.. వైర్‌లెస్ బడ్సే! కాల్స్ మాట్లాడటానికైనా.. మ్యూజిక్ మస్తీ చేసేందుకైనా.. చెవులకు ఈ స్మార్ట్ పుల్లలు తగిలించాల్సిందే! గ్యాడ్జెట్ తయారీ కంపెనీలు కూడా వీటిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాయి. ఐటెల్ కూడా వినూత్నమైన సౌకర్యాలతో దేశీయ మార్కెట్లో కొత్తగా Itel Buds Ace ANC ట్రూ వైర్‌లెస్ ఇయర్‌ఫోన్స్ లాంచ్ చేసింది. కమ్యూనికేషన్, వినోదం, గేమింగ్ వంటి అనేక అవసరాలకు తగినట్టుగా వీటిని రూపొందించింది. నాణ్యమైన సౌండ్ అనుభవం కోసం ఇది చక్కని ఎంపిక. బడ్జెట్‌లోనే అడ్వాన్స్‌డ్ ఫీచర్లను అందించే ఈ ఇయర్‌బడ్స్.. మ్యూజిక్ ప్రియుల కోసం ప్రత్యేకంగా డిజైన్ చేశారు. నాయిస్ క్యాన్సిలేషన్, ఎక్కువ బ్యాటరీ లైఫ్, మంచి ఆడియో క్వాలిటీ.. వీటిలో ముఖ్యమైన ఫీచర్స్. అడ్వాన్స్‌డ్ నాయిస్ క్యాన్సిలేషన్‌తో బయటి శబ్దాల్ని 22 డెసిబెల్స్ వరకు తగ్గిస్తుంది. దీంతో యూజర్లు ఆడియోని చక్కగా వినొచ్చు. నార్మల్, గేమింగ్, మ్యూజిక్ మోడ్స్‌తో బడ్స్‌ని వాడుకోవచ్చు. అంటే.. అవసరాలకు తగిన విధంగా కస్టమైజ్ చేసుకునే వీలుంది. చక్కని డిజైన్‌తో చెవుల్లో చక్కగా ఇమిడిపోతాయి. ఒక్క చార్జింగ్‌తో 40 గంటల ప్లేబ్యాక్ టైమ్‌ను అందిస్తాయి. కేవలం పదే నిమిషాలు చార్జింగ్ పెట్టి.. 180 నిమిషాలపాటు ఈ బడ్స్‌ని వాడుకోవచ్చు.

**ధర:** రూ.1,399

**దొరికే చోటు:** https://encr.pw/h6wBe